విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 19 డిసెంబర్ 2024 8 పేజీలు

30న చీరాలలో సీపీఐ శత వార్షికోత్సవాలు

- పట్టణంలో ర్యాలీ భారీ బహిరంగ సభ
- హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- జయప్రదం చేయండి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జల్లి విల్సన్ పిలుపు

విశాలాంధ్ర - చీరాల : కార్మిక కర్షక శ్రామిక వర్గాల హక్కుల కోసం పేద పీడిత వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఏర్పడిన సీపీఐ శత వార్షికోత్సవాలను జిల్లాలోని చీరాల పట్టణంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. చీరాలలోని సీనియర్ సిటిజన్ కార్యాలయంలో బుధవారం చీరాల పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్ అధ్యక్షతన సీపీఐ జిల్లా విస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జల్లి విల్సన్ మీడియాతో మాట్లాడుతూ 30వ తేదీన చీరాల పట్టణంలో ర్యాలీ నిర్వహించి భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా 99 ఏళ్ల పాటు ఉద్యమాలే ఊపిరిగా పోరాటాల స్ఫూర్తితో సీపీఐ పార్టీ శత వార్షికోత్సవాలకు సన్నద్ధమైందన్నారు. పాలకులు ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా ప్రజా పేదల గొంతుకగా సీపీఐ పార్టీ తన వాణి వినిపించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం సీపీఐతోనే సాధ్యమని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భూమిక పోషించి శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిందన్నారు. ప్రజలలో మమేకమైన సీపీఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు అట్టహాసంగా చీరాలలో నిర్వహిస్తామని కార్మికులు కర్షకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్, మేడ వెంకట్రావు, మండల కార్యదర్శి వీరాంజనేయులు,నియోజక వర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్ బాబు, వేటపాలెం మండల కార్యదర్శి డి.వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీఎల్ డి.ప్రసాద్, అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి పూర్ణ చంద్రరావు, ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబూరావు, బాపట్ల ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సన్నమూరి శ్రీనివాసరావు, అయోధ్య నగర్ శాఖ కార్యదర్శి దుర్గ ప్రసాద్,ఏఐవైఎఫ్ కో కన్వీనర్ డి రాజారెడ్డి, పున్నారావు, ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు రామేశ్వరం కుమార్ పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రజలకు, రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని, ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం మద్దిపాడు మండలం, రాచవారిపాలెం గ్రామ రెవెన్యూ సదస్సునకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా హాజరై భూ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించి అర్జీవారీగా పరిశీలన చేసి, పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన భూ సంబంధ సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుని వాటిని పరిష్కారం అయ్యే విధంగా రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీకి ఎండార్స్మెంట్ ఇవ్వడంతో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న, తహశీల్దార్ సుజన్, రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ మండల కన్వీనర్ల రేసులో ఐదుగురు

సమావేశానికి మాజీ కన్వీనర్ జీవీ గైర్హాజరు

విశాలాంధ్ర-కొండపి : కొండపి మండల వైసీపీ నూతన కన్వీనర్ల రేసులో ఐదుగురు వ్యక్తులు బరిలో దిగారు. గ్రామ కన్వీనర్లు బూత్ కమిటీల ఎంపిక కోసం మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో బుధవారం సింగరాయకొండలో జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపి మండలంలోని వివిధ గ్రామాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. కాగా గ్రామ కమిటీలు బూత్ కమిటీల కోసం పేర్లను పరిశీలించగా వాటితో పాటు మండల నూతన కన్వీనర్లుగా తాము ఉంటామని ఐదుగురు వ్యక్తులు ఆదిమూలపు సురేష్‌కి బయోడేటా అందించారు. మండలంలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన మండవ మాలకొండయ్య, కొండపికి చెందిన గొట్టిపాటి మురళి, కట్టవారి పాలెం గ్రామానికి చెందిన బోకిసం సుబ్బారావు, మూగచింతల గ్రామానికి చెందిన బచ్చల కోటేశ్వరావు అదేవిధంగా పెట్టారు. పంచాయతీ చవటపాలెం గ్రామానికి చెందిన వేముల రమేష్‌లు మండల కన్వీనర్ల కోసం బరిలో ఉన్నట్లు తెలిసింది. అదేవిధంగా పార్టీ వివిధ అనుబంధ సంఘాల కోసం మరి కొంతమంది తమ పేర్లను ఆదిమూలపు సురేష్ ముందు ఉంచారు. కాగా సింగరాయకొండలో ఆదిమూలపు సురేష్ నిర్వహించిన సమావేశానికి మండలంలోని ఐదారు గ్రామాల నాయకులు డుమ్మా కొట్టారు. అదేవిధంగా కొండపి మాజీ ఏఎంసీ చైర్మన్ గోగినేని శారద, కొండపి మండల మాజీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వర్‌రావు(జీవి) సైతం ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు.

‘స్వర్ణాంధ్ర - 2047’ లక్ష్యం దిశగా పనిచేద్దాం

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు అధికారులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని జిల్లాల కంటే బాపట్లను ప్రథమ స్థానంలో నిలిపేలని, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లతో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశం అంశాలపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. 12 శాఖల పనితీరుపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. స్వర్ణ ఆంధ్ర-2047 లక్ష్యం దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని కలెక్టర్ తెలిపారు. అధికారులంతా ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. జిల్లాలో ఉత్పత్తులు పెంచడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా సద్వినియోగం చేసుకునేలా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లా అభివృద్ధికి మూలాలను గుర్తించండి, వనరులను బలోపేతం చేయాలని సూచించారు. ప్రణాళికతో ప్రగతి బాటలో పయనించడానికి కృషి చేయాలన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్లలో రైతు ఉత్పత్తులను మరింత పెంచాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రస్తుతం 34 వేల ఎకరాలలో 31 వేల 201 మంది రైతులు ప్రకృతి వ్యవసాయంతో పంటల సాగు చేస్తున్నారన్నారు. రైతులను మరింత చైతన్య పరుస్తూ పురుగుమందులు, రసాయనాల వాడకాన్ని తగ్గించడానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రోన్ల వినియోగం, ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించి శిక్షణలు ఇవ్వాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకి సిసి ఆర్‌సి కార్డులు అందించి, రుణ సదుపాయం కల్పించాలన్నారు. ధాన్యం సాగు సమయంలో పొలం గట్లపై ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలన్నారు. ఉద్యానవన పంటల ఉత్పత్తి పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. సూక్ష్మ, బిందు సేద్యం పెరగాలన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పంటలకు ప్రోత్సాహం అందించాలన్నారు. వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ఈనెల 18, 19 తేదీలలో ధాన్యం పంటను కోయరాదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్డు పనులకు బుధవారం తెలుగుదేశం పార్టీమైనారిటీ నాయకుడు షేక్ మంజూర్, షేక్ జిలాని, నల్లగుంట్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రామకృష్ణ, సోమేపల్లి శేఖర్, ఆదినారాయణలు భూమి పూజ నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. 10 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్ల నిర్మాణానికి ప్రారంభోత్సవం చేసి పనులు చేపట్టినట్లు తెలుగుదేశం పార్టీ మైనా రిటీనాయకులు షేక్ మంజూరు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో షేక్ జిలాని భాష, తదితరులు పాల్గొన్నారు.

టూవీలర్ వాహనదారులకు లైసెన్సు, హెల్మెట్ తప్పనిసరి

ఎస్ఐ ఆర్.సుమన్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రతి ఒక్క టూవీలర్ వాహనదారుడు హెల్మెట్, లైసెన్సు, ఫోర్ వీలర్ వాహనదారుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని స్థానిక ఎస్ఐ ఆర్ సుమన్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని బస్టాండ్ సెంటర్, కనిగిరి రోడ్డు సర్కిల్‌లోని వాహనదారులను తనిఖీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ టూవీలర్ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు రక్షించుకోవచ్చని అన్నారు. అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదం కొనితెచ్చుకొని మీ కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగిల్చవద్దని ఆయన హితవు పలికారు. ప్రతి ఒక్క వాహన దారుడు తప్పనిసరిగా లైసెన్సు, ఆర్‌సి కలిగి ఉండా లన్నారు. అనంతరం పలు వాహనాలకు ఈ చలానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉమామహేశ్వరపురంలో యువ గళం వేడుకలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గత ఏడాది వైకాపా పాలనను ఎండ గడుతూ చిత్తూరు జిల్లా నారావారిపల్లె నుండి యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టి రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లాల లో సుమారు 3500 కిలోమీటర్ల మేర నారా లోకేష్ పాదయాత్ర చేపట్టారు. ఆ పాదయాత్ర ముగిసి నేటికీ సంవత్సరం పూర్తయిన సందర్భంగా మండలంలోని ఉమామహేశ్వర గ్రామంలో మండల వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకిరామయ్య, ఆ గ్రామం మాజీ సర్పంచ్ వేముల శ్రీను ఆధ్వర్యంలో తెలుగు యువత యువ గళం పాదయాత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కోసి లోకేష్ కు అభినందనలు తెలిపారు. జై చంద్రబాబు, జై లోకేష్, జై గొట్టిపాటి లక్ష్మీ అంటూ యువత సంబరాలు చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో కాటూరి గురవయ్య, దాసరి మార్కు, నిడిగంటి నారా యణ, నంబూరు సామేలు, గంగినేని రామాంజనేయులు, కంచు మాటి గోవిందయ్య, కంచుమాటి నాగేశ్వరరావు, దిరిచింతల కోటేశ్వరరావు, పూనూరు హరిబాబు, వంగా శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'రైజ్'లో ముగిసిన గూగుల్ ఏఐ, ఎం.ఎల్ వర్క్‌షాప్

విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక రైజ్ కృష్ణ సాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న సిఎస్ఈ విభాగం విద్యార్థులకు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న గూగుల్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ అండ్ మిషన్ లెర్నింగ్ వర్క్ షాపు ముగిసినట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలిపారు. ఈ వర్క్ షాప్‌కు హైదరాబాద్‌కు చెందిన ఎడ్యు స్కిల్స్ లో పని చేస్తున్న ఎస్ వి.పవన్ కుమార్ గూగుల్ ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్సీ అండ్ మిషన్ లెర్నింగ్ అనే అంశంతో పాటుగా టెన్సర్ ఫ్లో, కన్వెన్షనల్ రూరల్ నెట్వర్క్, ఆబ్జెక్ట్ డిటెక్షన్, ఆండ్రాయిడ్ ఎంఎల్ కిట్, గూగుల్ విజన్ సెర్చ్‌పై అవగాహన కల్పించినట్లు రాగా చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక తెలియజేశారు. ఆండ్రాయిడ్ అప్లికేషన్స్, గూగుల్‌లెన్స్ ద్వారా కచ్చితంగా ఇమేజెస్‌ను గుర్తించే విధంగా, మిషన్ లెర్నింగ్ ఆల్గోరిథం ద్వారా వాటిని విశ్లేషించడంలో శిక్షణ ఇచ్చినట్లు కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల చిన్న రంగమన్నారు తెలియజేశారు. ప్రిన్సిపాల్ జేవి సుబ్రహ్మణ్యం, సిఎస్‌సి విభాగాధిపతి పి బిజాక్ పాల్, ఇంటర్ షిప్ కోఆర్డినేటర్ ఎం.భారతీదేవి పాల్గొన్నారు.

సేవారంగంలో ముందుండాలి

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పిలుపు

విశాలాంధ్ర -ఒంగోలు : కమ్మ సామాజిక వర్గం సేవారంగంలో ముందుండి, అన్ని వర్గాలలోని పేదవారికి సహాయ సహకారాలు అందించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని రాజీవ్ నగర్ ఎక్స్టెన్షన్ ప్రాంతంలో నూతనంగా నిర్మించనున్న కమ్మ భవన్‌కు బుధవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ సంఘాలు ఎన్ని ఉన్నప్పటికీ సేవ లక్ష్యం మరవకూడదు అన్నారు. ప్రతి ఒక్కరు సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. కమ్మ భవన్ అన్ని వర్గాల పేద ప్రజలకు కేంద్రం కావాలన్నారు. స్థల దాత చిడిపోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్మవారి సేవా సంఘం గొప్ప నిర్మాణానికి శ్రీకారం చుట్టటం శుభ పరిణామం అన్నారు. రానున్న కాలంలో కమ్మ కులస్తులు అన్ని వర్గాల్లోనే పేదలకు అండగా ఉండాలని కోరారు. కమ్మ సేవా సంఘం అధ్యక్షులు మండల మురళీకృష్ణ మాట్లాడుతూ కమ్మ భవన్ కేంద్రంగా అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం కార్యదర్శి ఆలా హనుమంతరావు, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సీతారామయ్య, గౌరవ సలహాదారులు క్విస్ విద్యా సంస్థల చైర్మన్ నిడమనూరి నాగేశ్వరరావు, హర్షిణి విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, నాగబోయిన భాస్కరరావు, కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతి రావు,ఉపాధ్యక్షులు అబ్బూరి నవీన్ కుమార్ వడ్లమూడి లింగయ్య, పావులూరి బాపయ్య చౌదరి, జాయింట్ సెక్రెటరీ లింగంగుంట సాయి వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కంచర్ల వెంకటనారాయణ, అధికార ప్రతినిధి రావుల పద్మ రావు, మహిళా అధ్యక్షురాలు వడ్డేమ్ పూడి వెంకట సుజాత, యువజన విభాగం అధ్యక్షుడు బొడ్డపాటి వెంకట్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు జన్మదిన వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, సహచర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రికి మాగుంట జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బాల కార్మిక రహిత జిల్లా ఆవిర్భావమే లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మధ్యప్రదేశ్ నుంచి వచ్చి ఒంగోలు సమీపంలోని కరవదిలో ఉన్న కళ్యాణ్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో వెట్టి చాకిరీ చేస్తున్న వీరిని విడిపించి, స్వస్థలానికి పంపించేందుకు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చర్యలు తీసుకున్నారు. పనిచేసిన కాలానికి చట్ట ప్రకారం రావలసిన డబ్బులను కూడా సంబంధిత పరిశ్రమ నుంచి వీరికి ఇప్పించారు. 2014 తరువాత రాష్ట్రంలోనే ప్రథమంగా ప్రకాశం జిల్లాస్థాయి బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ ఇటీవల ఏర్పడ్డాక ఈ కోణంలో వచ్చిన తొలి ఫిర్యాదుపై కొన్ని గంటల వ్యవధిలోనే వేగంగా స్పందించి బాధితులను విడిపించేలా సమన్వయంతో పని చేసిన అధికారులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అభినందించారు.

కొత్త వంగడాల సాగుతో తెగుళ్ల నివారణ

విశాలాంధ్ర-తాళ్లూరు : కొత్త వంగడాల సాగుతో తెగుళ్లను అరికట్టేందుకు రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయాధికారి ప్రసాద రావు అన్నారు. మండలంలోని వెలుగు వారి పాలెం, బొద్ది కూరపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక వర్షాలు, ఎడ తెరపి లేని వర్షాలకు లేత పైర్లు, నారు మడులలో చేపట్టాల్సిన చర్యల గురించి వరిని ఆశించి ఉన్న తెగుళ్ల నివారణ గురించి వివరించారు. దర్శి ఏటీఎం కె రామి రెడ్డి, ఏఏఓలు సుష్మ సుల్తానా, అజ్మీల్ రైతులు పాల్గొన్నారు.

అన్నదాతలకు కబ్జాదారుల బెడద

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలో కొద్దిరోజుల క్రితం వెలుగు చూసిన భూ దందాను మర్చి పోవకముందే మరో భూ ఆక్రమణ వెలుగుచూసింది. మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన బత్తుల రంగయ్య అనే రైతు 30 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న భూమిని అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వేరే వ్యక్తి పేరున ఆన్లైన్ చేశారు. దీంతో రైతు రంగయ్య పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశాడు. అంతకు ముందు రెవెన్యూ రికార్డులలో తన పేరే ఉండేదని అధికారులు ఉద్దేశపూర్వకంగా తన భూమిని వేరే వ్యక్తి పేరున ఆన్లైన్ చేశారని చెప్పాడు. బాధితుడు వాపోతున్నాడు 1989లో నాగం కోటయ్య దగ్గర నుండి తన తండ్రి బత్తుల రంగయ్య కొను గోలు చేసారని తనంతరం తన తండ్రి పేరు మీద అడంగల్ లో నమోదు అయ్యిందని గతంలో పని చేసిన తహసీల్దార్ అబ్దుల్ హమీద్ వారిని ఆన్లైన్‌లో తొలగించాలని సిఫారసు చేసారని కానీ ఆరోజు రికార్డు లో ఉన్న తన తండ్రి పేరు ఈరోజు కొట్టివేతకు గురి అయ్యిందని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే క్రింది స్థాయి ఉద్యోగి దిద్దులకు పాల్పడినట్లు బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. అప్పటి నుండి నేటి వరకు కూడా సాగులో బత్తుల రంగయ్య అనే వారే వున్నారని తెలిపారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తన భూమిని ఆన్లైన్ లో ఎక్కించి పాసు పుస్తకాలు మంజూరు చేయాలనీ వేడుకుంటున్నాడు.దిద్దులకు పాల్పడుతున్న వారి పై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

ఎస్‌బిఐ అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : ఖాతాదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించడమే తమ లక్ష్యమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ అన్నారు. ఒంగోలు రీజనల్ పరిధిలో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్యాంక్ మేనేజర్ల సమావేశంలో పాల్గొన్నారు. సాయంత్రం ఒంగోలు భాగ్యనగర్‌లో ఏర్పాటు చేసిన ఎస్.బి.ఐ. నూతన శాఖను గుంటూరు పరిపాలనా కార్యాలయం డిప్యూటీ జనరల్ మేనేజర్ క్రిష్ణ కుమార్ బి.ప్రభు, ఒంగోలు రీజనల్ మేనేజర్ ఎస్. గున్నేశ్వరరావు, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఇన్ ఛార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి బ్యాంక్ నూతన శాఖను ప్రారంభించారు. అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ మాట్లాడుతూ ఖాతాదారులకు మరింత చేరువగా సేవలు అందించాడనికి భాగ్యనగర్ ప్రాంతంలో నూతన శాఖను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంత వాసులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన రుణాలను, వివిధ సేవలను ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ సత్వరం అందజేస్తున్నామన్నారు. ఖాతాదారులను సైబర్ మోసాలపై నిరంతరం అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు విస్తృతంగా రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఏ.సి.పి.సి. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.టి.వెంకట్రావు, భాగ్యనగర్ శాఖ మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్లు కె.హారతి,ఎల్.వి.వి.నాగేశ్వరావు, వేదం రాజేష్ బాబు, హెచ్‌ఆర్ మేనేజర్ ఏ.ఎన్.వి.ఎస్. నళినీకాంత్,ఆర్.ఓ.బి.సూపర్ వైజింగ్ ఛానల్ మేనేజర్ కె.జానకిరామయ్య, ఎస్బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ డిప్యూటీ రీజనల్ సెక్రటరీ వి.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, రమేష్,పి.బి.చంద్రశేఖర్, ఎస్బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ గుంటూరు మాడ్యుల్ చీఫ్ రీజనల్ సెక్రటరీ కె.ఆర్.వి.జయకుమార్, పాల్గొన్నారు.

కార్పోరేట్ సామాజిక బాధ్యత

ఎస్.బి.ఐ. బ్యాంకింగ్ వ్యాపారంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో కూడా తన వంతు సహాయ,సహకారాలను అందజేస్తోందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పరిపాలనా కార్యాలయం డిప్యూటీ జనరల్ మేనేజర్ క్రిష్ణ కుమార్ బి ప్రభు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్ల ఎస్సీ కాలనీలో గల ఏపి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశిరెడ్డి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . కేక్ కట్ చేసి పంచిపెట్టారు.క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చౌటుపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శైలజ మాట్లాడుతూ విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణించాలని అందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్దల పట్ల విధేయత కలిగి మెలగాలని కోరారు. సెమీ క్రిస్మస్ వేడుకలు ముందస్తుగా జరుపుకోవడం అభినంద నీయమన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శైలజాను పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయిపోయింది. బి.కృపారావు. ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్కేజి మస్తాన్, రహీం గ్రామ పెద్దలువిద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే అధికార యంత్రాంగం

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చునని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం కొమరోలు మండలం, రాజుపాలెం గ్రామ పంచాయతీలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం అడుగులు వేస్తుందని, గ్రామాల్లో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికార యంత్రాంగం వచ్చి, వారి సమస్యలను పరిష్కారం చేస్తుందన్నారు. పాస్ బుక్‌లో పేరు మార్పులు, ఆన్ లైన సమస్యలు, రహదారి సమస్యలు, వంటి సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కారం చేసుకోవచ్చునన్నారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ భాగ్యలక్ష్మి, స్థానిక మాజీ ఎంపీటీసీ గోడి ఓబుల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలకు నివారణ చర్యలు

సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని ఊళ్లపాలెం గ్రామంలో అధిక లోడుతో ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్లకు బుధవారం యస్సై మహేంద్ర సరైన అవగాహన కల్పించడం జరిగింది. ఆయన ఆటోలో పరిమితి మించి అధిక ప్రయాణికులను ఎక్కించుకుని వెళు తున్న వారిని ఆపి,వారికి రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించి, వారందరినీ వేరు వేరు ఆటోలలో పంపించడం జరిగింది. అదేవిధంగా ఆటోలకు సరైన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరని తెలిపారు. అలాగే ఎక్కువ మందినీ ఒకే ఆటోలో ఎక్కించుకొని వెళ్లకూడదని అలా చెస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు ఆదర్శంగా నరసింహం

విశాలాంధ్ర-సింగరాయకొండ : గిరిజన కాలనీలో మొట్టమొదటిగా పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిగా సింగరాయకొండ మండల పరిధిలోని శానంపూడి గ్రామ గిరిజన కాలనీ చెందిన మానికల నరసింహంకు హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం సింగరాయకొండ ఎస్ఐ మహేంద్రచే నగదు బహుమతి అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మొట్టమొదటిగా పదవ తరగతి పాసై మధ్యలోనే బడి మానివేస్తున్న గిరిజన చిన్నారులకు ఆదర్శంగా నిలిచిన మానికల నరసింహంకు శానంపూడి గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి తొట్టెంపూడి సుబ్బానాయుడు తన తాతయ్య తొట్టెంపూడి అంకయ్య వర్ధంతి సందర్భంగా విద్యను ప్రోత్సహి చుటకు సబ్ ఇన్స్పెక్టర్ మహేంద్ర చేతుల మీదుగా 5000 రూ., నగదు బహుమతి అందజేస్తూ ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఎన్ని విద్యా అవకాశాలు కల్పించినను వాటిని అందిపుచ్చుకోవటం లేదని వారు వెనకబడి ఉన్నారని, భారత రాజ్యాంగం ద్వారా వచ్చిన రిజర్వేషన్లు మరియు బ్యాక్ లాగ్ పోస్టులను వినియోగించుకొని సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, కష్టపడి బాగా చదివి ఉన్నత స్థాయికి పోవాలని కోరారు, మధ్యలో బడి మానివేస్తున్న విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన నరసింహంను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

కారు బైక్ ఢీ

భర్త మృతి, భార్యకు గాయాలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : కారు బైకు ఢీకొనడంతో భర్త రొడ్డ గంగరాజు (32) మృతి చెందగా భార్య నాసరమ్మకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వినుకొండ వైపు నుండి నాగేశ్వరావు వై.పాలెం బయలు దేరాడు. మేడపి వద్ద టోల్ ప్లాజా సమీపంలోకి చేరుకొనే సమయంలో అటువైపు బైక్ పై వెళు న్న గంగరాజు బైకును అదుపుతప్పి ఢీ కొట్టాడు. దీనితో గంగరాజుకు అతని భార్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న హైవే అంబులెన్స్ సహాయంతో వినుకొండ వైద్య శాలకు తరలించారు. చేర్చిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే గంగరాజు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మెరుగైన వైద్యం నిమిత్తం గంగరాజు భార్య నాసరమ్మను మెరుగైన వైద్యం నిమిత్తం ప్రైవేటు వైద్య శాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శివ బసవరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-సింగరాయకొండ : రెవెన్యూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం సింగరాయ కొండ మండల పరిధిలోని సచివాలయం -4లో బుధవారం సదరు మండల ఎమ్మార్వో రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రెవెన్యూ సమస్యలపై 6 అర్జీలు వచ్చినట్లు వాటిలో ఆన్లైన్ సమస్యలు కొన్ని రీ సర్వే సమస్యలు ఉన్నాయని వివరించారు. వాటిని త్వరలో పరిష్కరిస్తామని అర్జీ దారులకు ఎమ్మార్వో రవి తెలిపారు.

కూలడానికి సిద్ధంగా విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని శంకరాపురం, నూజిలపల్లి గ్రామాల మధ్య రోడ్డు వెంబడి ఉన్న విద్యుత్ స్తంభం విరిగి కూలడానికి సిద్ధంగా ఉన్నది. ఆ రహదారిలో గేదెల ఫారం వద్ద ఇటీవల విద్యుత్ స్తంభాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో స్తంభం కింది వైపు పూర్తిగా విరిగినది. విద్యుత్ తీగల ఆధారంగా మాత్రమే ఉన్నది. ఏ సమయంలోనైనా కూలే అవకాశం ఉండడంతో అటువైపు ప్రయాణిస్తున్న వాహనదారులు భయాం దోళనలు చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారు లకు ఈ విషయాన్ని తెలియజేసినప్పటికీ స్తంభం మార్చడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని మార్చి ప్రమాదాన్ని నివారించాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో గల ఎన్‌ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఏపీవో బుల్లెమ్మరావు ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందేశాన్ని పాస్టర్ జి కిషోర్ కుమార్ వివరించి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి ఈశ్వరమ్మ, పిఆర్‌డి శ్రీదేవి ప్లాంటేషన్ సూపర్వైజర్ సైరెస్ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ పొదుపు వారోత్సవాలు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలోని ఎమ్మెస్సార్ జూనియర్ కాలేజీలో విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా పి.శ్రీనివాసులు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యార్థిని విద్యార్థులకు విద్యుత్ పొదుపు అవగాహన కార్యక్రమం దాని యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. విద్యుత్ ఉత్పత్తికి మూలమైన బొగ్గు మరియు డీజిల్ లాంటి తగ్గించాలని తద్వారా కర్బను ఉద్గారాలను తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఫైవ్ స్టార్ రేటెడ్ ఎక్విప్మెంట్లను వాడాలని, అవసరం లేనప్పుడు లైట్లు ఫ్యాను ఆఫ్ చేయాలని, తక్కువ విద్యుత్ వాడకంతో ఎక్కువ పనితనం ఇచ్చే పరికరాలు వాడి విద్యుత్ పొదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎద్యుకేట్ ఇంజనీర్ చీమకుర్తి ఆర్.మోహన్ రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు, ఎమ్మెస్సార్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, కరస్పాండెంట్, అధ్యాపక సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ దినోత్సవం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలో పెన్షనర్స్ దినోత్సవాన్ని బుధవారంలో టీ.ఎం.టీ.భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య హాజరయ్యారు. రామకృష్ణయ్య మాట్లాడుతూ పెన్షనర్స్ 30 సంవత్సరాలు గవర్నమెంట్ సర్వెంట్‌గా పనిచేసి తమ శేష జీవితాన్ని అందంగా ఆనందంగా గడపాలంటే వారికి గౌరవమైనటువంటి పెన్షన్ అందినప్పుడే న్యాయం జరుగుతుందని అన్నారు. ఫంక్షనర్ సంఘం చీమకుర్తి మండల అధ్యక్షులు మర్రి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పెన్షనర్స్ కు మొత్తం బకాయిలు చెల్లించాలని అన్నారు. పెన్షనర్స్ కు మెరుగైన పెన్షన్ సాధన కోసం పోరాడిన కీర్తిశేషులు ధర్మ స్వరూపు నకార నువ్వు మనం గుర్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం 75 సంవత్సరాల వయసు నిండిన పెన్షనర్స్ కు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెన్షనర్స్ జనరల్ సెక్రెటరీ బండ్ల డేవిడ్, కోశాధికారి పరుచూరి సుబ్బారావు, అసిస్టెంట్ అధ్యక్షులు షేక్ ఆజాద్, హానర్ బుల్ ప్రెసిడెంట్ పి. నారాయణరావు, హరి ప్రసాదరావు, గోపి, రమణారెడ్డి,పుల్లయ్య, నాంచారమ్మ, బండి వెంకటేశ్వర్లు, హరి కుమారి, ఉప్పలపాటి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : కంది పంటలో మారుకా మచ్చల పురుగు ఆశించిందని దానిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. పోలవరం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ కందిలో మారుకా మచ్చల పురుగు ఉన్నదని, అవి లేదా దశలో ఉన్న ఆకులను, పూతను, లేతపిందెలను కలిపి గూడుగా చేసి నష్టం కలిగిస్తాయని అన్నారు. వాటి నివారణకు నోవా ట్యారాన్ ఒక మిల్లి లీటరు ముందును ఒక లీటరు నీటిలో లేదా ఫ్లూ బెండిమైడ్0.2 మిల్లీ లీటర్ల మందును ఒక లీటర్ నీటిలో కలిపి మార్చి మార్చి వారం రోజులకు ఒకసారి పిచికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గజ్జ ప్రదీప్ రైతులు పాల్గొన్నారు.

ప్రతివ్యక్తికి మోసాలపై స్పారీ తప్పదు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : పుట్టుక నుండి మరణం వరకు ప్రతివ్యక్తి మోసాలతో స్పారీ చేయాల్సి ఉంటుందని వినియోగదారులుగా చట్టాల పట్ల జాగృతి పొందడం ద్వారా మాత్రమే మోసాలను అధిగమించవచ్చని పౌర సరఫరాల విభాగం డిప్యూటి తహశీల్దార్ కె.అర్జున్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం జాతీయ వినియోగదారుల వారోత్సవ ప్రారంభ సభకు అర్జున్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యువతకు వినియోగదారుల చట్టాలపట్ల దిశా నిర్దేశం చేశారు. యర్రగొండపాలెం డిప్యూటి తహశీల్దారు యస్. రాధాకృష్ణ మాట్లాడుతూ ముఖ విలువ పదిరూపాయలకు మించిన ప్రతి వస్తువుకు వినియోగదారులు తగిన రశీదును డిమాండ్ చేయాలని తద్వారా వస్తు నాణ్యత పట్ల భరోసా పొందవచ్చని తెలిపారు. తూనికలు కొలతల శాఖ అధికారి మోహసీన్ వాణిజ్య రంగంలో తరచూ జరిగే మోసాలను, అప్రమత్తంగా ఉండేందుకు వినియోగదారులు తెలుసుకోవాల్సిన మెళకువలను వివరించారు. జిల్లా వినియోగదారుల సంఘం గౌరవ అధ్యక్షులు ఒరుగంటి మల్లిక్ మాట్లాడుతూ మనం కొనుగోలు చేసిన వస్తువు తాలుకు తగిన రశీదు వుంటే నాణ్యత సేవల విషయంలో పోరాడవచ్చని అందుకు పైసా ఖర్చులేని న్యాయ సహాయాన్ని ప్రభుత్వమే అందిస్తుందని ప్రకటించారు. నిత్యావసర వస్తువులు, గ్యాస్ సిలిండర్లు, నూనెలు మొదలైన వాటి కొనుగోళ్లలో విరివిగా జరిగే మోసాలకు, వినియోగదారుల సంరక్షణ చట్టాలను ఫోరం జిల్లా బాధ్యులు ఓ.సి.హెచ్ నరసింహులు తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యక కార్యక్రమంలో గిద్దలూరు ఎన్విర్మెంట్ డిప్యూటి తహశీల్దారు వై.స్వాతి, కళాశాల టి.పి.ఓ కె.పవన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ పి. శ్రీధర్ కుమార్, పి.సి.హెచ్ మురళి, బి.సి.ఇ.డి సమన్వయకర్త ఎం.వి.రాఘవేంద్ర పాల్గొన్నారు.

పొగాకులో అన్య పదార్థాలు ఉండకూడదు

విశాలాంధ్ర-కొండపి : పొగాకులు అన్యపదార్థాలు కలవకుండా చూసుకోవాలని కొండపి పొగాకు వేలంకేంద్రం అధికారి జి.సునీల్ కుమార్ రైతులకు సూచన చేశారు. కొండపి పొగాకు వేలంకేంద్రం పరిధిలోని నేతి వారి పాలెం గ్రామంలో పొగాకు రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతులపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజులలో అల్పపీడనం ప్రభావం వలన అధిక వర్షపాతం సంభవించినట్లయితే పొగాకు రైతాంగం ఎటువంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలో వివరించినారు. అదేవిధంగా పొగాకులో అన్య పదార్థములు అనగా గుట్కా, ఖైని, సిగరెట్, బీడీలు, చాక్లెట్లు, ఇతర ప్లాస్టిక్ పదార్థములు, ఎరువుల బస్తాలు, మొదలగునవి పొగాకులో కలవకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిసి కంపెనీ మేనేజరు రత్నం, జిపిఐ కంపెనీ మేనేజర్ ఉన్నం శ్రీనివాస రావు, పోలిశెట్టి కంపెనీ మేనేజర్ ఆర్ల రామాంజనేయులు, పొగాకు బోర్డు ఫీల్డ్ ఆఫీసర్ సాగర్ బాబు మాట్లాడుతూ పొగాకు పంట నియంత్రణ యొక్క ఆవశ్యకతను గురించి కూడా వివరించటం జరిగినది. అంతకుముందు గ్రామంలోని పొగాకు పంటను, బేరనులను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వటం జరిగినది.ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

పదవ తరగతి మోడల్ పేపర్స్ పంపిణీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని శీలంవారిపల్లి కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ నందు 10వ తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థులకు, అదేవిధంగా నల్లమడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులు 35మందికి ఆయా పాఠశాలల పూర్వ విద్యార్థులు కొమ్మినేని మురళి, పిడతల శ్రీకాంత్ సహకారంతో పదవ తరగతి మోడల్ పేపర్స్ యూటీఎఫ్ సీఎస్‌పురం మండల శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా యుటిఎఫ్ మోడల్ పేపర్స్ అందించిన దాతలను యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారిశెట్టి వెంకట రామయ్య, షేక్ పాదుష, యుటిఎఫ్ సీనియర్ నాయకులు అభినందించారు. ఈ మోడల్ పేపర్ పుస్తకాలను విద్యార్థుల సద్వినియోగం చేసుకొని రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నందు అత్యధిక మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. కె.వి నరసయ్య నగర్, శీలం వారి పల్లి ప్రధానోపాధ్యాయుడు నాగినేని తిరుపతయ్య, నల్లమడుగుల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు యారవ వెంకట సుబ్బారావు, సుబ్బారాయుడు యుటిఎఫ్ సీనియర్ నాయకులు వెంకట్రావు, వి. సాంబశివరావు, ఇర్ల కొండయ్య డి. నాగేశ్వరరావు తోట మదన్మోహన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం గుండ్రెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజశ్రీ మాట్లాడుతూ రబీ 2024–25కి సంబంధించి ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని, కావున రైతులు అందరూ తప్పనిసరిగా రబీ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఉద్యాన శాఖధికారిణి విష్ణు ప్రియ మాట్లాడుతూ ప్రస్తుతం మిరపలో నల్లనల్లి, తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించడమైనదని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నాగూర్ బి, ఎం.పి.ఇ.ఓ మల్లీశ్వరి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సాయిలత

విశాలాంధ్ర-చీమకుర్తి : పాకాల జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన ప్రకాశం జిల్లా జూనియర్స్ కబడ్డీ సెలక్షన్లు చీమకుర్తి గ్రామానికి చెందిన విద్యానికేతన్ హై స్కూల్ 9వ తరగతి చదువుతున్న అరికాటి సాయి లత ఎంపికైనట్లు ఈనెల 22 నుండి 25వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ కబాడీ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్, ఫౌండర్, కోచ్ కురిచేటి వెంకట్ తెలియజేశారు.

బీజేపీ నీచ రాజకీయాలు వీడాలి

విశాలాంధ్ర-పిసిపల్లి కనిగిరి : బిజెపి మహనీయులపై నీచ రాజకీయాలను చేస్తూ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంట్లో న్యాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న అమిత్ షా అనైతిక వ్యాఖ్యలు చేస్తూ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ వారి త్యాగాలను అవహేళన చేసే విధంగా పార్లమెంట్లో అనైతిక వ్యాఖ్యలు చేయటం దురదృష్టకరమని ప్రకాశం జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. బుధవారం కనిగిరిలో ఆయన ఒక సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా మాట్లాడడం సిగ్గుమాలిన చర్యని ఇటువంటి వారిని రాజ్యాంగ పదవిలలో ఉండటం ఏమాత్రం సరైనది కాదని వారిని దేశ ద్రోహం కింద కేసు నమోదు చేసి జైలుకు పంపించవలసిన అవసరం పైన ఉందని అత్యున్నత పదవిలో ఉన్నటువంటి అమిత్ షా ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని దేశానికి దేశ ప్రజలకు యువతకు మార్గదిర్దేశం చేయవలసిన వ్యక్తి మహనీయులని విమర్శించడం సిగ్గుమాలిన చర్యని దేశంలో మతాలను కులాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య విద్వేషాలు చలరేగే విధంగా బిజెపి ప్రభుత్వం వివరించడం తగదని అన్నారు.

విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కరిస్తాం

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కా రానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్. ఎస్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కలెక్టర్ జె.వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్,రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియ,జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో 2095 మంది దృష్టి లోపంతో,2682 మంది వినికిడి లోపంతో,10 వేల 452 మంది ఆర్థో విభాగాలలో,353 మంది మానసికంగా మొత్తం 15 వేల 582 మంది సదరం ధ్రువీకరణ పత్రాలు పొంది ఉన్నారని,రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్లు పొందుతున్నారన్నారు. వారికి వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయన్నారు. అవసరమైన వారికి పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో నడవలేని దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్‌లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా విభిన్న ప్రతిభావంతులకు ఏమైనా సమస్యలు ఉన్న యెడల వాటిని సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ అంగవైకల్యం అనేది మీ శరీరానికే గాని, మీ మనస్సుకు,ప్రతిభకు కాదని, నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలన్నారు. తొలుత జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన,జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బధిరుల పాఠశాల బాపట్ల,శ్రీ చైతన్య వెల్ఫేర్ సొసైటీ బదిరుల పాఠశాల అద్దంకి,నాగుబడి రంగయ్య అచ్చమ్మ బధిరుల ఉన్నత పాఠశాల పర్చూరు,వివిధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు గోగిన ఆదిశేషు, కంది వెంకట్ రెడ్డి,మోహన్ రెడ్డి, ఆర్థోపెడిక్ శివాజీ,నటరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు టచ్ ఫోన్లు, మూడు చక్రాల సైకిళ్లను జిల్లా కలెక్టర్ అందజేశారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యూటీఎఫ్ తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను రాళ్లపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న సోమేపల్లి హనుమంతరావు దాతృత్వంతో అరవై మంది విద్యార్థులకు విద్యాశాఖ అధికారి సుధాకర్ చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గురవయ్య,యుటిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సంక్షేమ పథకాలపై శిక్షణ

విశాలాంధ్ర - కారంచేడు : మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నేతాజీ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు సంక్షేమ పథకాలపై రెండో రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంక్షేమ పథకాలతో పాటు తాగునీరు రవాణా మౌలిక సదుపాయాలపై కూడా చర్చించి అవగాహన కల్పించారు. ప్రజా సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రశిక్షణం పాటుపడుతుందని అందుకు మన వంతు సహకారం పూర్తిగా ఉండాలని ఎంపీడీవో నేతాజీ అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

పంటబీమాకు గడువు పొడిగింపు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రధానమంత్రి ఫసలీ బీమా పథకం కింద పంటబీమా చేసేందుకు గడువును ఈ నెల 31 వరకు పొడిగించినట్లు ఏవో వెంకట్రావు తెలిపారు. మండలంలోని కొత్తకోట గ్రామంలో ఆయన బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పంటలను విధిగా ఈ-క్రాప్ చేయించుకోవాలన్నారు. అదే విధంగా శనగలో ఎండుతెగులు నివారణకు పలు సూచనలు చేశారు.

ఆరోగ్యవంత గ్రామాలే సుస్థిరాభివృద్ధికి సోపానాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు స్థానికీకరణ అనే అంశంపై గత సోమవారం నుండి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో మూడో రోజు బుధవారం మండలంలోని గ్రామాల సర్పంచులు,మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ఇందులో భాగంగా గ్రామస్థాయిలో సుస్థిరాభివృద్ధికి తోడ్పడే 17 అంశాలపై ఎంపీడీవో ప్రభుత్వ యంత్రాంగానికి కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని,కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డి.జీవనలత,పిహెచ్సి డాక్టర్ షేక్ సాలెహ,హౌసింగ్ ఏఈ ఈఓ ఆర్ డికెజి ఏ.శ్రీనివాసన్,వెలుగు ఏపిఎం పి.త్యాగరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.ధనలక్ష్మి,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిషోర్ బాలికల వికాసంపై శిక్షణ

విశాలాంధ్ర - రేపల్లె : కిశోర్ బాలిక వికాస కార్యక్రమంపై రేపల్లె మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల స్థాయిలో పనిచేసే అంగన్వాడి కార్యకర్తలకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు, స్కూల్ టీచర్లకు, సచివాలయ ఏఎన్ఎంలకు,శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో ఆరోగ్యము,పోషణ నైపుణ్యాభివృద్ధి, కౌమార వయసుగల పిల్లల పరిస్థితులు,వారి అభివృద్ధికి సంబంధించిన పలు విషయాల గురించి శిక్షణలో పాల్గొన్న వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఎంపీడీవో శోభారాణి,సిడిపిఓ సుచిత్ర,మండల విద్యాశాఖ అధికారి రత్న శ్రీధర్,ఏపిఎం గోపి,ఎంపిహెచ్ఓ వైదిరావు,ఏబిఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు అనురాధ, హైస్కూల్ టీచర్ మాధవి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణ,బాపట్ల జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పురుషోత్తం,పద్మావతి,శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంది,శనగలో తెగులును నివారించుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు శనగ,కంది పంటలలో తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఎన్.మేరమ్మ అన్నారు. మండలంలోని అనంతవరం,సూరవరపు పల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంది పంట పూత,మొగ్గ దశలో ఉన్నప్పుడు వేపకషాయం లీటర్ నీటికి 5 మిల్లీలీటర్ల చొప్పున పిచికారి చేసుకోవాలని గుడ్డు దశలో ఉన్నప్పుడు నివారించుకోవచ్చు అని అన్నారు. అయినా క్లోరి ఫైరిఫాస్ లేదా మందులు వాడి పురుగులను నివారించుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ,గుదే సుబ్బారావు,నిమ్మల సాంబశివరావు, ఎం. సాంబశివరావు,నర్రా చంద్రశేఖరరావు, పెరవల్లి శ్రీనివాసరావు,రామకృష్ణ,వ్యవసాయ సహాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలపై అర్జీలను తహశీల్దార్ పి.బ్రహ్మయ్య స్వీకరించారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారాన్ని అందించాలని, పర్చూరు గ్రామంలోని గ్రామకంఠం, వివిధ సమస్యలతో ఉన్న స్థలాలకు డివిజన్ చేసి ధృవపత్రాలు అందించి క్రయవిక్రయాలకు అవకాశం కల్పించాలని, అడంగులు, సమస్యలపై అర్జీలను అందించారు. అర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. అడంగుల కొరకు వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఈఓ దామా నాగేశ్వరరావు, రవి, సర్వేయర్ బాలాంజనేయులు, ఎంఆర్ఐ బి.ప్రేమ్‌కుమార్, హౌసింగ్ ఏఈ రమేష్, విఆర్ఓలు యార్లగడ్డ శ్రీనివాసరావు, గోవిందరెడ్డి, పోతురాజు, సచివాలయాల సిబ్బంది, రెవెన్యూ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

చైన్ స్నాచర్ హస్తలాఘవం

విశాలాంధ్ర-పర్చూరు: చైన్ స్నాచర్ హస్తలాఘవంతో బంగారు గొలుసు, నల్లపూసల తాడు తస్కరించిన సంఘటన బుధవారం పర్చూరులో జరిగింది. స్థానిక కళ్యాణ మండపం బజారులో నుండి వస్తున్న మహిళ మెడలోని గొలుసులను లాక్కొని మార్కెట్ వైపు వెళ్ళి కారులో పరారు అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి సమీపంలో సీసీ పుటేజ్‌ను పరిశీలించారు. విచారణ చేపట్టామని ఎస్సై మాల్యాద్రి తెలిపారు. పగలే దొంగతనం జరగటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భూసారవంతంతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-పర్చూరు: భూసార పరీక్షలు నిర్వహించి తగిన పంటలను వేసినట్లయితే అధిక దిగుబడులు వస్తాయని సహాయ వ్యవసాయ సంచాలకు లు నాగభైరు మోహనరావు తెలి పారు. మండలంలోని చింతగుంటపాలెం, పెద్దివారిపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రామ్మోహనరెడ్డి అధ్యక్షత వహించారు. ఏడీఏ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండ ప్రతి మూడు ఏళ్లకు ఒకసారి భూసార పరీక్షలు చేయించాలని, భూమిలో పచ్చిరొట్టే ఎరువులతో సాగుచేసుకొని సారవంతం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీఏఏలు మధు, నవీన్, రైతులు, సిబ్బంది ఉన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-కొల్లూరు : ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఓ ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాలకు గురైన సంఘటన కొల్లూరు మండల పరిధిలోని మొసలిపాడు వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు నిజాంపట్నం మండలం గరువుపాలెంకు చెందిన పాలెం ఏసుబాబు తన భార్యతో కలిసి తన ఊరు వెళ్లేందుకు తెనాలి వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. అదే సమయంలో మండలంలోని పోతార్లంకకు చెందిన కంచర్ల జాషువ తన ఎదురుగా వెళుతున్న వాహనాన్ని దాటుకుని ముందుకు వెళ్లే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న ఏసుబాబు వాహనాన్ని ఢీకొట్టాడు. ప్రమాదంలో ఏసుబాబు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మటన్ దుకాణాల యజమానులతో కమిషనర్ భేటీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ పరిధిలో గల మటన్ దుకాణాల యజమానులతో పురపాలక సంఘ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సమావేశం నిర్వహించారు.మటన్ అమ్మకాలు నిర్వహించే యజమానులు జంతువధశాలో మాత్రమే వధించాలని తెలిపారు.విక్రయదారులకు ప్యాకింగ్ చేసి ఇచ్చేటప్పుడు ప్లాస్టిక్ కవర్లలో కాకుండా ఆకులలో ప్యాకింగ్ చేసి ఇవ్వాలన్నారు.విక్రయదారులు ఇంటి వద్ద నుంచి స్టీల్ బాక్స్‌లు తీసుకుని వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. దుకాణాల వద్ద ప్లాస్టిక్ నిషేధించబడినదని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో శానిటరీ ఇనిస్పెక్టర్లు సి.హెచ్ కరుణా, డి.శ్రీనివాసరావు మటన్ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు సత్కారం

విశాలాంధ్ర - రేపల్లె : జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రైలుపేటలో గల మదర్ తెరిసా మహిళ యునెస్కో క్లబ్ కన్వీనర్ అడుసుమల్లి ఝాన్సీ లక్ష్మి స్వగృహంలో ఘనంగా పెన్షనర్స్ డే జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ ఉద్యోగులు ఉద్యోగ విరమణ తర్వాత జీవితం ఆనందంగా గడపడానికి ఆధ్యాత్మిక స్నేహితులు వివిధ ప్రదేశాలను సందర్శించడం అనేది ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ఈ సందర్భంగా రిటైర్ అయిన ఉపాధ్యాయుడు భీమశంకరరావు,డ్రైనేజీలో రిటైర్ అయిన బషీర్ అహ్మద్,రిటైర్డ్ ఉద్యోగి ఉల్లంగుంట వెంకటేశ్వరరావులను ఘనంగా సత్కరించారు. కే.సాయి వరప్రసాద్, కె.నటరాజ్,జి. కృష్ణవేణి, పి.అన్నపూర్ణ,పలువురు రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శనగలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - అద్దంకి : శనగలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ రైతులకు సూచించారు. బుధవారం కొటికలపూడి,కుంకుబాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా శనగ,మిరప పంటలను పరిశీలించారు. ఏవో వెంకటకృష్ణ మాట్లాడుతూ శనగలో పచ్చ పురుగు నివారణ కొరకు మొదటి దశలో ఎకరాకు 400 ఎంఎల్ వేప నూనె పిచికారి చేయాలని తెలిపారు.ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు,గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మి తులసి,సర్పంచ్ గాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పైరు పరిశీలన

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని బార్లకుంట, చెన్నుపల్లి గ్రామాల్లోబుధవారం మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్నలో వచ్చే కత్తెర పురుగును నివారణకు వేప నూనె 1500 పీపీఎం 5 మి.లీ 1లీటరు నీటితో పాటుగా, ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటరు నీటికి, క్లోరాంత్రినిప్రోల్ 0.4 మి. లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాని, రైతులు పాల్గొన్నారు.

దళితులపై వివక్ష చూపిస్తే సహించం

గొలపలపై దళిత నేతలు ఆగ్రహం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు అధికారం అడ్డంపెట్టుకుని దళిత సమాజిక వర్గానికి చెందిన వ్యక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వివక్ష చూపిస్తే సహించమని ప్రతిఘటిస్తామని పలవురు దళిత నేతలు మండి పడ్డారు. బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు గూదే రాజారావు మాట్లాడుతూ గొలపల శ్రీనివాసరావు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పట్టణంలో కట్టడాలు చేశారన్నారు. తన మాట వినకుంటే అధికారాన్ని అడ్డంపెట్టుకుని భయపెడుతూ కేసులు పెడుతున్నారన్నారు. దళిత మహిళలకు చెందిన రేషన్ షాపుపై అధికారులకు ఫోన్ చేసి తనిఖీలు పంపించటం తగదని హితవు పలికారు. బాపట్లలో ఎక్కడ రేషన్ షాపులలో అవినీతి జరగడం లేదా ఒక దళిత మహిళలు మీకు కనపడిందా అని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా నడుపుతున్న అక్రమ కట్టడంపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని లేకుంటే

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

పట్టణంలో దళితుల రేషన్ షాపులు పైన తన సామాజిక వర్గం వారిని అడ్డం పెట్టుకుని బాపట్ల జిల్లా అధికారులునూ బెదిరిస్తూ ఆ షాపును సీజ్ చేయాలని ఆదేశాలు ఇవ్వటం నిజం కాదా అని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య ప్రశ్నించారు. తన కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ దగ్గర నీ సామాజిక వర్గం వారిని పెట్టి ప్రతి విషయం ప్రతిపక్ష నాయకులకు చేరవేస్తుంది నువ్వు కాదా అని విమర్శించారు. అనుమతులు లేకుండా నిర్మించిన భవనంపై అధికారం యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల పట్టణంలో మా దళితుల జోలికొస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గం దళిత సంఘాలన్నీ ఏకమై ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కొచ్చెర వినయ్‌రాజు తదితరులున్నారు.

గొల్లపల్లి శ్రీనివాసరావు అరాచకాలు అన్యాయాలు అక్రమాలు వెలికి తీస్తామని నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తురిమెళ్ళ అమ్మేశ్వరరావు తెలిపారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీ నేతలతో చట్టాపట్టాలేసుకుని తిరుగుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దళిత మహిళను టార్గెట్ చేసి కక్షపూరితంగా రేషన్ షాప్ తొలగించాలని కుట్ర పన్నిన గొల్లపల్లి శ్రీనివాసరావు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారం అడ్డంపెట్టుకుని పోలీసులకు పిర్యాదులు చేస్తున్నారని నీ అవినీతి అక్రమాలపై పోలీసులకు పిర్యాదులు చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో చేస్తున్న అన్యాయాలు అక్రమాలు రాబోవు రోజుల్లో బయటకు తీస్తామని హెచ్చరించారు.

సుస్థిరాభివృద్ధి సాధనకు కృషి చేయాలి

ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి సాధించేందుకు అధికారులు,ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషి చేయాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు.బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందికి సుస్థిరాభివృద్ధి స్థానికీకరణపై రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా ప్రతి ఒక్క లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన ప్రణాళికలు ప్రతి గ్రామ పంచాయతీలో రూపొందించుకోవాలని చెప్పారు.శిక్షణ

పొందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎం.రవి శంకర్,ఏపీఎం మస్తాన్ రావు,ఎంఈఓలు ఆర్.శోభ చంద్,శేష గోపాలం,రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

పంటలు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని నర్సిరెడ్డి పల్లె మరియు ఎల్ కోట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వరూప మాట్లాడుతూ రబి సీజన్‌కు సంబంధించి ప్రతి ఒక్క రైతు వాళ్లు వేసిన పంటలను ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు ఇటీవల కాలంలో వర్షాలకు దెబ్బతిన్న పంటల యొక్క స్థితిగతులను గమనించి వారికి సూచనలు అందించారు సెనగ పంట ఎక్కువ వర్షం కారణంగా కింది కొమ్మల నుంచి ఎర్రగా పోవడం జరుగుతుందని దీనికి నివారణగా ప్రోక్లైమ్ దీనితో పాటుగా 13 0 45 కానీ 19.19.19 కానీ స్ప్రే చేసుకోవాలని తెలియజేశారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ రవి నాయక్

విశాలాంధ్ర - బల్లికురవ : గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలు పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవి నాయక్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని వెలమవారి పాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పొలం ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సు ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చున్నారు.గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ద్వారా తప్పులను సరిచేసేందుకు రైతులు కార్యాలయాలు చుట్టూ రోజుల తరబడి తిరగకుండా సమస్యను సొంత గ్రామంలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల6 నుంచి జనవరి 8వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవిబాబు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

విజయలక్ష్మిపురంలో
సెమీక్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని విజయలక్ష్మిపురంలో చెల్లి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో ముఖ్య అతిథిలుగా బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ సిద్ధార్థ,మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్‌రావు,మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాంధ్ర సాంబశివరావులు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. నిరుపేద మహిళలకు చెల్లి అశోక్ కుమార్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

రోటరీ సేవలు వినియోగించుకోండి

రోటరీ గవర్నర్ శరత్ చౌదరి

విశాలాంధ్ర-దర్శి : రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవలను నియమించుకోవాలని రోటరీ గవర్నర్ సి ఆర్ సి హైదరాబాద్ డెక్కన్ త్రీ వన్ ఫైవ్ జీరో శరత్ చౌదరి అన్నారు. బుధవారం దర్శి మండలం తూర్పు చౌటుప్పల్‌లో రోటరీ సౌజన్యంతో ఏర్పాటుచేసిన శుద్ధ జల వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1979లో రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ పోలియో మొహంమరిపై పోరాటం చేసేందుకు 18 వేల కోట్ల రూపాయలు వ్యయంతో పోలియో చుక్కల కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పోలియో నిర్మాణంలో రోటరీ పాత్ర అంచనా వేయలేని ప్రపంచ వ్యాప్తంగా 24 వేల మంది మాత్రమే పోలియో మొహంమరి బారిన పడ్డారని పూర్తిస్థాయిలో నిర్మూలన చేపట్టే వరకు రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని వేయడం జరుగుతుందనిఅన్నారు. వ్యాధులు బారిన పడకుండా శుద్ధ జలాలను వినియోగించాలని ప్రతి వ్యక్తి సగటున మూడు లీటర్లు శుద్ధ జలాలను ప్రతిరోజు తీసుకోవాలని వారు తెలిపారు. 3,500 మంది జనాభా కి సరిపడా శుద్ధ జలాలని అందించేందుకు ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రొటేరియన్ దర్శి రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు కె.వి రెడ్డి 30 సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. శరత్ చౌదరిని ఘనంగా సన్మానించారు. ప్లాంట్ స్పాన్సర్ త్రిపురనేని మురళి, అసిస్టెంట్ గవర్నర్ రఫీ, దర్శి రోటరీ క్లబ్ అధ్యక్షులు పానుగంటి కోటేశ్వరరావు, రోటరీ ఉపాధ్యక్షులు రోటరీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఐదుగురు కానిస్టేబుళ్లు బదిలీ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్లో పనిచేస్తున్న ఐదుగురు కానిస్టేబుళ్లు బుధవారం బదిలీ అయ్యారు. ఈ మేరకు వారికి స్టేషన్లో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ అంకమ్మ, రమేష్, సురేష్బాబు, సైదావలి, జానకీలను సీఐ సీహెచ్.శ్రీకాంత్, ఎస్సై బి.శ్రీకాంత్‌లు సన్మానించారు. పలు కేసుల చేధనలో వారు చూపిన చొరువను ప్రశంసించారు. ఏఎస్ఐ సుబ్బారావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

300లీటర్ల బెల్లపు ఊట ధ్వసం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సారా తయారు చేసినా.. అమ్మకాలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. అధికారుల ఆదేశాలపై మండలంలోని చిన్న పీఆర్సీ తండా పరిధిలో బుధవారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాటుసారా తయారు చేసినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.

వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-పొన్నలూరు : ప్రతి ఒక్కరు తమ వాహనాలకు సంబంధించిన లైసెన్సులు కలిగి ఉండాలని ఎస్సై అనుక్ పేర్కొన్నారు. స్థానిక పొన్నలూరు సెంటర్ నందు గురువారం నాడు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులకు లైసెన్సులు వాహన పత్రములు కలిగి ఉండి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లేకుంటే వారిపై కేసుల నమోదు చేసి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటిక రహదారిని తహసీల్దార్ పరిశీలన

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని ఇమ్మడిచెరువు గ్రామంలో దళితులు అయినా మాదిగ పల్లెకి చెందిన స్మశాన వాటిక రహదారిని ప్రక్కన ఉన్న తోట యజమాని కబ్జా చేసి బోర్లు వేసినారు గతంలో అనేకసార్లు తహసీల్దార్ ఆర్డీవో కి ప్రకాశం జిల్లా కలెక్టర్ గతంలో ఫిర్యాదు చేయడం జరిగినది గత ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రస్తుతం ప్రభుత్వం స్మశాన వాటికి రహదారి ఇవ్వాలని ఈరోజు ఇమ్మడి చెరువు గ్రామంలో గ్రామ సభకు వచ్చిన స్థానిక తహసీల్దారుకి ఆ రహదారి నీ పూడ్చేసిన విధానాన్ని కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇన్చార్జి జెపి రాజు మాదిగ వెలిగండ్ల మండల ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జ్ పల్లె పోగు యోహాను మాదిగ గ్రామస్తులు కలిసి తాసిల్దారు వారికి చూపించడం జరిగినది విషయం తెలుసుకున్న తహసీల్దార్ వెంటనే గ్రామ సభకు కబ్జా చేసిన వ్యక్తిని పిలిపియమని స్థానిక విఆర్ఓ కి ఆపిల్ చేయడం జరిగినది ఎస్సీ మాదిగ కులస్తులకు రహదారి ఇప్పించే విధంగా సహకరిస్తానని ఎమ్మార్వో హామీ ఇవ్వడం జరిగినది గ్రామస్తులు ఆమెకు రుణపడి ఉంటామని అన్నారు.

సాగునీటి సంఘాల అధ్యక్షులకు అభినందనలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం, దర్శి ఎన్ ఎస్పీ కార్యాలయం వద్ద జరిగిన సాగునీటి సంఘాల అధ్యక్షులు ఎన్నికల్లో ఎంపికైన వారిని డాక్టర్ కడియాల సాగర్ లో అభినందించారు.

దర్శి1డిసి : అధ్యక్షులుగా కామిరెడ్డి ఎలుగొండా రెడ్డి, ఉపాధ్యక్షులుగా మన్నం శేషయ్య దర్శి2డిసి అధ్యక్షులు సందాడి సుబ్బారావు, ఉపాధ్యక్షులు వలేటి చలపతి ఎన్నికల్లో పాల్గొన్నరు. ఈ కార్యక్రమం మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఉన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో జార్జి విద్యా సంస్థల ప్రీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా రాత్రి జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కళాశాల సాంకేతిక సలహదారు డాక్టర్ అదిమూలపు సురేష్ పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. భగవంతుని దయ వలన, తల్లిదండ్రుల చల్లని దీవెన తో కళాశాల కు న్యాక్ ఏ గ్రేడ్ రావడం ఆనందదాయకమని, రాబోయే విద్యా సంవ్సరానికి అటానమస్ స్టేటస్ సాధించడానికి కృషి చేస్తున్నట్లు డాక్టర్ సురేష్ తెలిపారు. అర్ సి ఎం ఫాదర్ జాన్ ఆరోమ్, రెవరండ్ పి. అంద్రస్, నగర్ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ జాన్ అబ్రహం, క్రీస్తు లూథరన్ చర్చి పాస్టర్, సి .రామ స్వామి లు పాల్గొని క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన బైబిల్ క్విజ్ మరియు పాటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల క్రిస్మస్ కేరల్స్,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్. రాజబాబు ,డీన్ డాక్టర్.ఎం. మస్తానయ్య, ఛాపెల్ ఇన్చార్జి ప్రొఫెసర్ విజయబాబు, వివిధ విభాగాధిపతులు, ఎన్‌సిసి ఎఎన్ఓ కెప్టెన్ అనిల్, అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-తాళ్లూరు : రెవెన్యూ సంబంధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నదని తహసీల్దార్ కె.సంజీవరావు తెలిపారు. మండలంలోని లక్కవరం గ్రామసచివాలయం వద్ద బుధవారం రెవెన్యూ గ్రామ సభజరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో కాలం గా పరిష్కారంకాని భూసమస్యలు, ఇతరత్రా రెవెన్యూ సమస్యలు వుంటే దరఖాస్తుల రూపంలో అందజేయాలన్నారు. వాటిని పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరిం చటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సర్వేయర్ శ్రీనివాసరావు, విఆర్వో నాగలక్ష్మి, తదితరులుపాల్గొన్నారు.

చౌటపాలెంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-పొన్నలూరు : చౌటపాలెం రైతు సేవ కేంద్ర పరిధిలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు పాల్గొని రైతులతో మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ సాంకేతికను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఏడిఆర్ నిర్మల కుమారి, పూర్ణచంద్రరావు వ్యవసాయ సహాయకురాలు టి సుజాత ప్రియాంక గ్రామ రైతులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కంభ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మరియు క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎదురుగానున్న గాయత్రీ నవోదయ కోచింగ్ సెంటర్‌లో బహుజన పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు దాసరి యేబు మరియు రాష్ట్ర సలహాదారులు ఒంగోలు అల్లూరయ్య ల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు మరియు దుప్పట్లు బుధవారం పంపిణీ చేశారు. బహుజన పరిరక్షణ డివిజన్ అధ్యక్షులు రమేష్ , జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి దాదా ,డిష్ మున్న, బహుజన నాయకులు చిట్లూరి ఏలియా, దున్న ఏబు, గంట పోగు కుమార్, పాల్గొన్నారు.

చిరు దుకాణాల్లో సర్వే

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కేంద్ర ప్రభుత్వ సూచనల్లో భాగంగా ఉప్పుగుండూరు గ్రామంలోని పలు చిరువ్యాపారుల దుకాణాలను ఎంపీడీవో మహాలక్ష్మి తనిఖీ చేశారు. చిరువ్యాపారులు ప్రతిఒక్కరు ఎంఎస్ఎం పత్రాలు కలిగి ఉండాలన్నారు. తద్వారా వారికి తేలికగా రుణాలు మంజూరవుతాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు వారికి తేలికగా అందుతాయన్నారు. కార్యక్రమంలో ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీ సెక్రెటర్లు కిరణ్, వెంకట రమణారావు. సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com గురువారం 19 ॥ డిసెంబరు ॥ 2024

గృహాలు,షాపులు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద నుండి పాత టౌన్ అంకమ్మ చెట్టుకు ఇరువైపుల రోడ్డు విస్తరణ సమయంలో గృహాలు షాపులు తొలగించి సంవత్సరం దాటినప్పటికీ నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం జరుగుతున్నదని పేర్కొన్నారు. పాత టౌన్‌కు చెందిన వ్యాపారులు అద్దేపల్లి కిరణ్ కుమార్,బొలిశెట్టి సురేష్ కుమార్,తడికమళ్ళ శ్రీనివాసరావు, చీమకుర్తి శ్రీనివాసరావు తదితరులు తమ గృహాలు షాపులు తొలగించిన సమయంలో జరిగిన నష్టానికి నష్టపరిహారం ఇప్పటి వరకు అందజేయ బడలేదని షాపులకు,గృహాలకు నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరుతూ రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.రామలక్ష్మికి వినతి పత్రం అంద జేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మున్సిపల్ కమిషనర్‌ను,సంబంధిత ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని బాధితులకు హామీ ఇచ్చారు.

ఎరువులు దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - పర్చూరు : వ్యవసాయ అధికారులు ఎరువులు దుకాణాలను బుధవారం తనిఖీ నిర్వహించారు. మండలంలోని ఎరువుల షాపులను కమీషనరేట్ అఫ్ అగ్రికల్చర్ డిపార్టుమెంట్ వారు తనిఖీలు చేశారు.పర్చూరులోని సతీష్ ట్రేడర్స్,మహాలక్ష్మి సీడ్స్,సాయి కృష్ణ సీడ్స్ షాప్‌లను కమీషనరేట్ ఏడిఏ సుదర్శన్ రాజు,ఏవో కమల్ రాజు పరిశీలించారు.ఎరువుల స్టాక్ రిజిస్టర్ ప్రకారం అమ్మకాలు జరగాలని,ఈ పోస్ మిషన్‌లో కూడా అప్డేట్ చేయాలని,రైతులతో వేలిముద్రలు వేయించి స్టాక్ టాలీ ఇవ్వాలన్నారు. ఏడిఏ మోహన్ రావు ఏవో రామ్మోహన్ రెడ్డి ఉన్నారు.

మాలదారులకు అన్న సంతర్పణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అయ్యప్ప స్వామి ఆశీస్సులతోనే అనేక సంవత్సరాలుగా మాలదారులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 41 రోజుల సద్ది కార్యక్రమం బుధవారంతో ముగియడంతో పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనడం సతీష్ ప్రభాకర్ పూర్ణ హుతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అయ్యప్ప స్వామి పీఠం వద్ద స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. చివరి రోజు మాలదారులకు చద్ది వడ్డించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్వాములు పాల్గొని చది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలో దేవాంగ భవన్ నిర్మాణంను వ్యతిరేకిస్తూ కొందరు కోర్టుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆ ప్రదేశాన్ని చీరాల మండల తహశీల్దార్ కె గోపీకృష్ణ, అధికారులు, సిబ్బందితో కలిసి సందర్శించారు. ఇరుపక్షాలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశీలన అనంతరం నివేదికను అందజేస్తామని తెలిపారు.

చురుగ్గా కొనసాగుతున్న

హైవే అండర్ డ్రైనేజీ పనులు

విశాలాంధ్ర - మార్టూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో హైవే అధికారులు కదిలారు. వాడరేవు-పిడుగురాళ్ల రోడ్డు విస్తరణలో భాగంగా పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిప దికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇటీవల ఎమ్మెల్యే ఏలూరి హైవే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సమస్యలను అధికారులకు వివరించారు.రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తిమ్మరాజుపాలెం టు పర్చూరు మధ్యగల సబ్ స్టేషన్ సమీపంలో వరద కాలువ లేకపోవడం వల్ల పంటలు దెబ్బతింటాయని అండర్ డ్రైనేజ్ పైప్‌లైన్ సిస్టం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలతో కదిలిన అధికారులు,కాంట్రాక్టర్ సంబంధిత కాజ్ వే ప్రాంతంలో రెండు లైనుల పెద్ద పైపులతో పైపు లైన్ పనులు ప్రారంభించారు. తిమ్మరాజుపాలెం ప్రక్కనే ఉన్న మరో కాజ్‌వే స్థానంలో ఏర్పాటు చేయతల పెట్టిన పైపులైన్‌ను తొలగించి 10 మీటర్లు వెడల్పు,3 మీటర్లు ఎత్తులో బ్రిడ్జ్ (అండర్ డ్రైనేజీ)ను ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పైసా వసూల్

విశాలాంధ్ర - మార్టూరు : మద్యం మత్తులో భార్యపై భర్త దాడి చేసి గాయపరిచిన సంఘటన మండలంలోని వలపర్ల గ్రామంలో బుధవారం ఉదయం జరిగింది. చికిత్స నిమిత్తం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన సదరు మహిళ నుండి చికిత్సకు అవసరమైన డైనో ప్లాస్టర్ ఆసుపత్రిలో లేనందువలన రూ. 200లు వసూలు చేసి మరీ చికిత్స చేయటం స్థానికంగా కలకలం రేగింది. బాధితురాలు ఆసుపత్రి సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి. వలపర్ల వడ్డెర కాలనీకి చెందిన తన్నీరు రేణుకను ఆమె భర్త తన్నీరు జోగిప్ప మద్యం మత్తులో బుధవారం ఉదయం ఇనుప రాడ్డుతో తలపై కొట్టగా కుడి కంటిపై తీవ్ర గాయం అయింది. మార్టూరు స్టేషన్లో ఫిర్యాదు చేయటం కోసం వెళ్లిన రేణుకను పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. రేణుక కంటి చికిత్సకు అవసరమైన డైనో ప్లాస్టర్ ఆసుపత్రిలో లేనందున ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ శివనాయక్ ఆమె నుండి రూ. 200లు వసూలు చేసి ప్లాస్టర్ వేసినట్లు బాధితురాలు రేణుక మీడియా ప్రతినిధులకు తెలిపింది. తాను తిరిగి వలపర్ల వెళ్లడం కోసం ఆటో చార్జీలకు కూడా లేవని చెప్పినా వినకుండా రూ. 200లు శివనాయక్ తీసుకు న్నట్లు తెలిపింది. చేతిలో చిల్లిగవ్వ లేక పోవడంతో ఫార్మసీ అసిస్టెంట్ కొని పెట్టిన వాటర్ బాటిల్‌తో కడుపు నింపు కున్నట్లు రేణుక తెలిపింది. ఈ విషయమై విలేకరులు శివనాయక్‌ను సంప్రదించగా తాను రూ. 200లు ఆమె నుండి తీసుకున్న మాట నిజమేనని ఆ చికిత్సకు అవసరమైన డైనో ప్లాస్టర్ ఆసుపత్రికి సప్లై ఉండదని అందువలన తీసుకోవాల్సి వచ్చిందని చెప్పటం గమనార్హం. వంద రూపాయల విలువ చేయని ప్లాస్టర్ కోసం రూ. 200లు వసూలు చేయటం,ఇంత చిన్న మొత్తాలను పేమెంట్లు దగ్గర తీసుకోవడం ఏమి టని ఆసుపత్రి ఖాతాతో కొనుగోలు చేసి బిల్లు పెట్టుకోవచ్చు కదా అని మీడియా ప్రతినిధులు సూప రిండెంట్ డాక్టర్ విష్ణుతేజను వివరణ కోరారు. ఇలాంటి ఒకటి,అరా చిన్న చిన్న మొత్తాలకు వాటికి బిల్లులు పెట్టటం కష్టమని అందుకని వాళ్ళ దగ్గరే వసూలు చేస్తున్నట్లు చెప్పడం గమనార్హం. బాధితురాలు రేణుక ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కిశోర బాలికల వికాసంపై అవగాహన

విశాలాంధ్ర - పిట్లవానిపాలెం : కిశోర బాలికలకు సరైన విజ్ఞానాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే గురుతర బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సీడీపీఓ లక్ష్మీ పార్వతి అన్నారు. బుధవారం పిట్లవానిపాలెంలోని స్థానిక డ్వాక్రా వెలుగు కార్యాలయంలో కిశోరి వికాసం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. కిశోరి బాలికలు విద్య ఎదుగుదలకు సమన్వయంతో కృషి చేయాలని చెప్పారు. యుక్త వయసులో ఉండే అమ్మాయిలకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించే విధంగా బాధ్యతగా తీసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆమె చెప్పారు. కిశోరి బాలికల్లో రక్తహీనత పూర్తిగా అరికట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎలిషా, మండల విద్యాశాఖ అధికారి ఉయ్యూరి వెంకటేశ్వరావు,చందోలు పీహెచ్సీ ఎంపీహెచ్ఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వ్యవసాయ శాఖ కమిషనర్ గుంటూరు ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక తనిఖీ బృందాలు చీరాల, మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.సీనియర్ ఏడీఏ సీడ్స్ కెజి సుదర్శన్ రాజు,వ్యవసాయ అధికారి కమల్ రాజు,మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి అన్ని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా దుకాణాల ఎరువుల లైసెన్సు,స్టాక్ రిజిస్టర్ బిల్లు బుక్కు ఈ పాసు నందు ఉన్న నిల్వలను సరిపోల్చి చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తేడాలు గమనిస్తే వారిపై ఎఫ్‌సీఓ 1985(ఎరువుల నియంత్రణ చట్టం) నిబంధనలను ఉల్లంఘిస్తే తగు కఠిన చర్యలు తీసుకోవడానికి కమిషనర్‌కు సిఫార్సు చేస్తామని తెలిపారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలో పలు ప్రదేశాల్లో ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎస్సై బి శ్రీహరి ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ సిబ్బందితో కలిసి నాటుసారాయి స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్నామని నిందితులను అరెస్టు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తున్నామన్నారు. నాటు సారా తయారీకి అవసరమైన బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. మద్యం దుకాణాల దగ్గర సిట్టింగ్ ఏర్పాట్లు ఏమి లేవని అనుమతుల ప్రకారమే దుకాణాలు నిర్వహించడం గమనించినట్లు తెలిపారు. అనుమతులకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్మీ జవాన్‌కు ఆత్మ శాంతించాలని ర్యాలీ

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని రాయపాడు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సుబ్బయ్య ఇటీవల కాలంలో ల్యాండ్ మైనింగ్ ప్రమాదంలో 30 మంది సైనికులను ప్రాణాలు కాపాడి మృతిచెందిన సుబ్బయ్య ఆత్మకు శాంతి కలగాలని రాయపాడులోని విద్యార్థులు గ్రామస్తులు భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు.